# 12

## రేపటి ఆకాశంలో
## ఆశల హరివిల్లు

వాడెవడో సప్తసముద్రాల్ని ఈదేట్ట: ఈ సంసారం ఈదమనండి చూస్తానుః తెచ్చి పడెయ్యటం తెచ్చి పడేస్తారు ఉన్నదాంట్లో ... యీచాకిరీ ఎవరు చేస్తారు? తెల్లారుతోందంటే భయం వేస్తోంది? పనివాళ్ళు మరీ బరి తెగించి పోయారు. ఓ రోజు వస్తే ఓరోజు రారు. ఆచిన్న ముండ విన్నగాక మొన్న పుట్టింది. నాలుగు గంటలికే లేచి కూర్చుంటుంది. "తై" మని ఆడుతూ- మీకేం చెబుతారు? అసలు ఆతెల్లారేముందు ఒకటి. రెండు గంటలు ఏం నిద్రపడుతుందో అదే నిద్ర: ఇదిరాత్రి రెండు మూడు

సారులు పాలకని లేస్తుందా....మీరేమో లోడ్లని కొలవటం పూర్తి చేసి ఏ అర్ధరాత్రో అపరాత్రికో గాని ఇంటికి చేరుకోరాయె. పొద్దస్తమానూ స్నేహితుల్తో ఆ కిల్లీ కొట్టుదగ్గరయినా సందుమొగలోనూ నిలబడి సొళ్ళు కబుర్లు చెబితే పుణ్యమా పురుషార్థమా? మనకో కానీ లాభించే పనిఏదన్నా చేయమంటే మీకు వొళ్ళు ఒంగుతుందీ? మీ తెలివి తక్కువతనాన్ని కనిపెట్టి ఆ స్నేహితులు నిలబెట్టేస్తున్నారు. ఇంట్లో ఆడాళ్ళు యింత తిని కాస్త వొళ్ళు వాల్చుకోవాలా? కళ్ళలో వొత్తు లేసుకొని కూర్చోటం ఎవరి తరం బాబూ? మీరే యిల్లు పట్టకుండా తిరిగితే యిహ పిల్లల మాటేం చెప్పను? పిల్లలు నామాట ఎందుకన్నా వింటారా? ఆ పెద్దది- వెయ్యం ప్రాణంపోతున్నా ఇక్కడ పుల్లతీసి అక్కడ పెట్టదు. తిన్న కంచం కడుక్కోదు. ఆ వార పత్రికలూ. జ్యోతులూ, డిబ్బాదిరుగుండం పట్టుకుని కిటికీలో కూర్చుంటుంది. అందులో దీనికేమిటి బోధపడుతుంది- ఎందుకా దిక్కుమాలిన పుస్తకాలు చదవటం? మీకు చెబితే మీరేమో నవ్వుతారాయె: వాళ్ళను నెత్తికెక్కించుకుని చనువిచ్చేస్తే యిహ పిల్లలెట్లా బాగుపడతారండీ? మహాదుర్గుణం- మీరు పిల్లలకి డబ్బులిస్తారు. అలా ఎంతడిగితే అంత యిస్తే వాళ్ళకు డబ్బు విలువ వుంటుందా?

మీకు జ్ఞాపకం లేదేమో కాని నేను హైస్కూలులో ఫస్టు ఫారం చదివే రోజుల్లో కానీకి మూడు దమ్మిడీలు-ఓ దమ్మిడీకి రెండు మిరపకాయ బజ్జీలు కొనుక్కుని రెండవ దమ్మిడీ పెట్టి జీళ్ళు కాని, కొబ్బరి లవుజుండ కాని కొనుక్కుని తిని మూడో దమ్మిడీ దాచుకునేదాన్ని. పంపు క్రింద మంచి నీళ్ళు త్రాగి సుబ్బారాయుడి చెరువు గట్టున చాలాసేపు ఆడుకునేవాళ్ళం మేం ఆడపిల్లలం మందరమూ. సుబ్బారాయుడి చెరువు గట్టున గుడి. కళ్యాణ మంటపం. ఒక వైపున తాటిచెట్లు ఆవైపున రోడ్డు దాటితే కాలువ-ఆ కాలువ ఎండిపోయాక అందులోదిగి నీళ్ళు చిమ్ముకుంటూ ఆడుకునే

వాళ్ళం. ఆఇసుకలో వేళమలుతీసి అనీళ్ళు తాగి బట్టలన్నీ తడిపేసుకుని దొంగ వారిన నెమ్మదిగా వొడ్లోకి వస్తే అక్కడ మాఅమ్మ లోకభీకరాన తారం ఎత్తి వీపులు చీరేసేది. భయభక్తులంటే అవి: మీరూ ఉన్నారు ఎందుకూ? చదువుకుంటూంటే పిల్లలు బంయ్ మంటూ రేడియో పెడతారు. ఈ రేడియో వోటమ్మా దిక్కుమాలిన గోల-పాడు సినిమా పాటలు: ఏంపా మంటే పాటలు ఒక అందమా ఏమన్నా? పిల్లలకు పరీక్ష రోజులా....సినిమాలు, రేడియోలు పుస్తకాలు నవలలు అవన్నీ పెట్టుకు కూర్చుంటే బోలెడు డబ్బు తగలేసి ఏటాటి పొడుగునా చెప్పించామే చదువులు? పరీక్షలు గుద్దుసున్నా చుట్టిస్తే మనం సామాన్య సంసారులమాయె-పిల్లలు పాడయాకి ఇక మనకు చివరకు మిగిలేదేమిటి?

అబ్బో: ఏమిటలా చూస్తారు? నేను చదువుకోలేదని కాని నాకన్నీ తెలుసు:

అసలు మీ మూలకంగానే నేనిలా ఉన్నాను. మీది కావలసిన సంబంధం గదా అని వెనకాముందు చూడకుండా మానాన్న పెళ్ళి పెళ్ళి అని పేపుకుతిని నాకు పన్నెండేళ్ళకే చవగ్గా పెళ్ళి చేసేశాడు.

లేకపోతే నేనసలు యం.బి. బి. యస్ చదివేదాన్ని: ఈ ఇంగ్లీషు చదువుకున్న మీఆఫీసులోని అమ్మాయిలకు మల్లే "ఫీస్-పాస్" మంటూ బొల్లేరు ముక్కలు పేలేదాన్ని.

అప్పుడు నామాటల్నీ-నన్నూ యింత తేలిగ్గాకొట్టిపారెయ్య లేరు మీరు. మీ ఆఫీసులో పనిచేస్తూ ఉంటుందట - కిరస్తానీపిల్ల -నల్లగా చింత మొద్దులా వో గౌను చుట్టేసుకుని ఎత్తుమడమల జోళ్లేసుకుని ఓ పెనసలు ముక్కా అప్పడాల కట్టలా చిన్న పుస్తకము పట్టుకొని మొగాళ్ళముందు కూర్చుని అవతల వాడినోట్లోంచి ఏ ముక్క ఊడిపడితే అది పుటుకూ.

పుటుకూ. రాస్తుందిట (వాడిమొహంకేసి చూస్తూ సిగరెట్టు పొగపీలుస్తూ) అదేం ఉద్యోగమో! అది బజారులో కనిపించి "హవుడు యుడూ" అంది నీపెంచాకుడు తెలుగు మాట్లాడు అందా మన్నింత కోపం వచ్చింది. కానీ బాగుండదని చిన్ననవ్వునవ్వేసి పిల్లల్నిద్దుకుంటూ రిక్షాలో కొచ్చి పడ్డాను.

అయితే చదువుకున్న ఆడవాళ్లు మాచదువుకోని స్త్రీలను చూసినంత హీనంగా మీచదువుకున్న మగాళ్లు చదువుకోని పురుషులను చూడరు.

చదువుకోని ఆడవాళ్ళతరం నాతోటే ఆఖరవుతుందిలెండి. రేపు నాపిల్లలు నేను పడేపాట్లు పడరు!